క్లుప్తంగా

ఉత్తమ ఫలితాలు సాధించేలా బోధించాలి

ఆత్మకూరు (ఎస్) : పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రణాళిక ప్రకారం బోధించాలని ఎంఈఓ ధారసింగ్ అన్నారు. గురువారం పాత సూర్యాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు పకడ్బందీగా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శంకర్ నాయక్, వెంకటేశ్వర్లు, ప్రకాష్, వెంకటరమణ, శ్రీదేవి, రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

దాడులు సరికాదు

సూర్యాపేటటౌన్ : రాజకీయ పార్టీలు ప్రత్యర్థ పార్టీలపై దాడులు చేయడం సరికాదని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని డీటీఎఫ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భిన్నాభిప్రాయాలు కలిగి ఉండటానికి, వ్యక్తపరచడానికి స్వేచ్ఛ ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని తెలిపారు. బైరీ నరేష్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని దాడులకు పాల్పడుతున్న వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బీవీ రావు, సీహెచ్.వెంకటేశ్వర్లు, పబ్బతి వెంకటేశ్వర్లు, యోగానంద్, ఆనంద్, భాస్కర్, జె.రమణ, సిద్ధిఖ్‌పాషా, ప్రభాకర్, క్రాంతికుమార్, ఆరోగ్యమ్మ పాల్గొన్నారు.

తెలంగాణ బచావో సదస్సు కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

భానుపురి : కేసీఆర్ ద్రోహపూరిత, అవినీతి పాలనపై మిలియన్ మార్చ్ స్ఫూర్తితో మరో పోరాటం చేసి తెలంగాణను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ జన సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు మాండ్ర మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు. మార్చి 10వ తేదీన హైదరాబాద్‌లో తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ బచావో సదస్సు కరపత్రాలను గురువారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారబోయిన కిరణ్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు వినయ్ గౌడ్, ఎస్టీ సెల్ పట్టణ కన్వీనర్ సతీష్, యువజన సమితి నాయకుడు హరీష్, ప్రభు కుమార్, మైనార్టీ సెల్ నాయకుడు సాజిద్ పాల్గొన్నారు.


గుర్తింపు రద్దు చేయాలి

దురాజ్‌పల్లి : విద్యార్థుల ఆత్మహత్యలకు నిలయంగా మారిన శ్రీ చైతన్య విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవికుమార్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన జిల్లా సమితి సమావేశంలో మాట్లాడారు. కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవడం లేదని అన్నారు. రంగారెడ్డి జిల్లా నార్సింగి శ్రీ చైతన్య విద్యా సంస్థలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న సాత్విక్ అనే విద్యార్థి యాజమాన్య వేధింపుల వల్ల తన తరగతి గదిలోనే ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. కార్యక్రమంలో పాతులోథ్ దినేష్, సాహిత్, రాజు, నరేష్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

తిరుమలగిరి : విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్ అన్నారు. గురువారం తిరుమలగిరి మండలం తాటిపాముల, తొండ, జలాల్ పురం, వెలిశాల, గుండెపురి ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మహేష్, నవీన్ రెడ్డి, విప్లవ్ కుమార్ పాల్గొన్నారు.

కొనసాగిన నిరసన



నిరసన తెలుపుతున్న విద్యుత్ ఉద్యోగులు

భానుపురి : తమ డిమాండ్లను నెరవేర్చాలని విద్యుత్ ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సూర్యాపేట డీఈ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన కార్యక్రమం గురువారం రెండో రోజు కొనసాగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ సంఘాల జేఏసీ సూర్యాపేట డివిజన్ చైర్మన్ అబ్దుల్ రషీద్, వైస్ చైర్మన్ బూర్గుల వెంకన్న, జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో అన్నదానం

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగా షిరిడీ సాయిబాబా ఆలయంలో ఇక నుంచి ప్రతి గురువారం అన్నదానం జరుగుతుందని ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కడియం రామచంద్రయ్య, ఆలయ చైర్మన్ టి. కిశోర్‌బాబు, అర్చకుడు ఖండవిల్లి సాయిరాం తెలిపారు. గురువారం ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక శ్రీ సాయి బృందావనం హోటల్ యజమాని తండు శివగౌడ్–రేణుక దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

వంటగ్యాస్ ధర పెంపుపై నిరసనలు



సూర్యాపేటలో నిరసనలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



సూర్యాపేట రూరల్ : నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు, మహిళలు



అర్వపల్లిలో మోదీ దిష్టిబొమ్మతో రాస్తారోకో..



చివ్వెంల : ఖమ్మం-సూర్యాపేట రహదారిపై..



ఆత్మకూర్ (ఎస్) : తుమ్మలపెన్‌పహాడ్‌లో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో..



మద్దిరాలలో బీఆర్ఎస్ నాయకుల నిరసన..

సూర్యాపేట : కేంద్ర ప్రభుత్వ విధానాలపై సీఎం కేసీఆర్ ఇచ్చిన పిలుపు, మంత్రి జగదీశ్‌రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మహిళా విభాగం నేతలు సూర్యాపేటలో గురువారం భారీ నిరసన చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, పెన్‌పహాడ్ జెడ్పీటీసీ మామిడి అనిత, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక పాల్గొన్నారు.

దురాజ్‌పల్లి : పెరిగిన గ్యాస్ ధరలకు నిరసనగా వామపక్ష, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాలు చేపట్టి, కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్, నాయకులు గంట నాగయ్య, కునుకుంట్ల సైదులు, కిరణ్ కుమార్, కారింగుల వెంకన్న, లింగన్న, రమేష్, తదితరులు పాల్గొన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, సైదులు, గోపి, గోవింద్, వెంకన్న, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. ప్రజాపంథా ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో ప్రజాపంథా జిల్లా కన్వీనర్ కొత్తపల్లి శివకుమార్, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, నాయకులు ఎర్ర అఖిల్ కుమార్, భూక్యా రాంజీ, గులాం, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్లలో వంట గ్యాస్‌పై రూ.740 పెంచిందని, పెంచిన ధరలతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ చైర్ పర్సన్ పోతరాజు రజినీరాజశేఖర్ అన్నారు. గురువారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే నివాసంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. పెంచిన గ్యాస్ ధరలపై శుక్రవారం తిరుమలగిరిలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ నెమరుగొమ్ముల స్నేహలత, వైస్ ఎంపీపీ బొడ్డు శ్వేత, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమ్మినేని స్రవంతి, కౌన్సిలర్లు ప్రియలత, సరిత పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : వంట గ్యాస్ ధర పెంచిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మహిళలు, బీఆర్ఎస్ కార్యకర్తలు జిల్లా కేంద్రంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. గ్యాస్ సిలిండర్‌తో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడు, యువజన విభాగం అధ్యక్షుడు ముదిరెడ్డి సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

తుంగతుర్తి : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ల ధరను వెంటనే తగ్గించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్‌రెడ్డి, గడ్డం ఎల్లయ్య పాల్గొన్నారు.

నూతనకల్ : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సూర్యాపేట–దంతాలపల్లి ప్రధాన రహదారిపై గురువారం రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య, భూరెడ్డి సంజీవరెడ్డి, పన్నాల మల్లారెడ్డి, బద్దం ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ధరలు వెంటనే తగ్గించాలి..

గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య కోరారు. గురువారం మండల కేంద్రంలో హమాలీ ఫెడరేషన్ సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పచ్చిపాల లింగయ్య, మరికంటి సైదులు, ఏనిగ లింగారెడ్డి, ఇమ్మారెడ్డి మల్లారెడ్డి, సీత రాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లిలో ప్రధాని దిష్టిబొమ్మ దహనం

అర్వపల్లి : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గించాలని కోరుతూ బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అర్వపల్లిలో గురువారం ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి, హైవేపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, వల్లపు గంగయ్య, బొడ్డు రామలింగయ్య, దేవాలయ చైర్మన్ సీహెచ్. విద్యాసాగర్, సర్పంచ్ బైరబోయిన సునీతరామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచి సామన్య ప్రజల నడ్డి విరుస్తోందని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్ అన్నారు. గురువారం సూర్యాపేట–దంతాలపల్లి ప్రధాన రహదారిపై కట్టెల పొయ్యిపై వంటలు వండి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, దుగ్యాల రవీందర్‌రావు, జిల్లా లీగల్‌సెల్ నాయకులు జలకర్ర చంద్రమౌళి పాల్గొన్నారు.

చివ్వెంల : పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల పరిధిలోని మున్యానాయక్ తండా శివారులో ఖమ్మం–సూర్యాపేట రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.

ఆత్మకూర్ (ఎస్) : కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తుందని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు అలుగుబెల్లి వెంకటరెడ్డి అన్నారు. పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా గురువారం తుమ్మలపెన్‌పహాడ్‌లో రోడ్డుపై ఖాళీ సిలిండర్‌లు ఉంచి కట్టెల పొయ్యిపై వంట చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కంచర్ల నర్సక్క, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య, మండల కార్యదర్శి కలంచర్ల శ్రీను, అలుగుబెలి వాణిశ్రీ ఉన్నారు.

నాగారం : కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్‌చేస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గురువారం నాగారం మండల కేంద్రంలోని సూర్యాపేట–జనగామ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించి, కట్టెల పొయ్యిపై వంట చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, ఎంపీపీ కూరం మణివెంకన్న, బీఆర్ఎస్ నాయకులు దోమల బాలమల్లు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరల పెంపును ఉపసంహరించుకోవాలని సీపీఎం ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో సిలిండర్‌తో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, నాయకులు గుంజా వెంకటేశ్వర్లు, ఒగ్గు వెంకన్న, ఏలియా, పుష్ప, మైసయ్య, రంగయ్య, వెంకన్న, రవి పాల్గొన్నారు.



సూర్యాపేటలో సీపీఎం ఆధ్వర్యంలో..



సూర్యాపేటలో ప్రజాపంథా ఆధ్వర్యంలో..



పేటలో మహిళ నిరసన..



దురాజ్‌పల్లి : సూర్యాపేటలో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో..



నాగారంలో బీఆర్ఎస్ నాయకులు..



నూతనకల్‌లో..

మండలానికి చేరుకున్న మహాసంగ్రామ యాత్ర

చివ్వెంల : పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ కోదాడ నుంచి హైదరాబాద్‌లోని ఎల్‌బీ నగర్ వరకు ఫిబ్రవరి 28న చేపట్టిన మాదిగల మహాసంగ్రామ యాత్ర గురువారం మండల పరిధిలోని దురాజ్‌పల్లి గ్రామానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ ఇన్‌చార్జ్ బోడ సునీల్ మాదిగ, ఎంఎస్ఎఫ్ ఉమ్మడి నల్లగొండ ఇన్‌చార్జ్ కరుణాకర్, ఎర్ర వీరస్వామి మాదిగ, ములకలపల్లి రవి, బొడ్డు విజయ్ కుమార్, మండల కన్వీనర్ చెరుకుపల్లి సతీష్, మేడి క్రిష్ణ, శ్రీశైలం పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని శిక్షించాలి

నాగారం : పీసీసీ అధ్యక్షుడు, ఎంపీ రేవంత్‌రెడ్డి హాథ్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా భూపాలపల్లిలో నిర్వహించిన బహిరంగ సభపై దాడిచేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని యూత్ కాంగ్రెస్ శాంతినగర్ గ్రామశాఖ అధ్యక్షుడు షేక్.హుస్సేన్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యకర్తలు రాళ్లదాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు.

డ్రెయినేజీ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాస్

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 3, 7వ వార్డుల్లో సీసీ రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణ పనులను గురువారం మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఆయన వెంట సిబ్బంది యాకస్వామి, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా మత్స్య సొసైటీ ఏర్పాటు

భానుపురి : సూర్యాపేట మత్స్య పారిశ్రామిక సహకార సొసైటీతో కలిసి ఉన్న పిల్లలమర్రిని నిబంధనలకు విరుద్ధంగా ప్రత్యేక సొసైటీగా ఏర్పాటు చేశారని, దీంతో మత్స్య కార్మికులు రోడ్డున పడ్డారని సూర్యాపేట మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్ష, కోశాధికారి సారగండ్ల కోటయ్య, ఇండ్ల సురేష్ అన్నారు. గురువారం సూర్యాపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పిల్లలమర్రి సూర్యాపేట మత్స్య సహకార సొసైటీలో ఉన్న గ్రామమని, ఈ గ్రామంలోని శోభ సముద్రం, కేతినేని చెరువుల్లో చేపలు పడుతున్నట్లు తెలిపారు. పిల్లలమర్రి గ్రామ సొసైటీని నిబంధనలకు విరుద్ధంగా సహకార సంఘాల చట్టాన్ని ఉల్లంఘించి ఏర్పాటు చేశారన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈ సమావేశంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కార్యదర్శి సందన బోయిన నాగరాజు, ఉపాధ్యక్షుడు నల్లమేకల వెంకన్న, డైరెక్టర్లు కోల నిరంజన్, మోర జానకిరాములు, నల్లమేకల అంజయ్య, మారిపెద్ది ముత్తయ్య, మౌనిక, ఎల్లయ్య, లక్ష్మి, నల్లమేకల నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ రహిత రాష్ట్రమే కేసీఆర్ లక్ష్యం

సూర్యాపేట : అంధత్వ రహిత తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ తెలిపారు. గురువారం పట్టణంలోని 46వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో పట్టణంలోని అన్ని వార్డుల్లో కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, కౌన్సిలర్ కట్కూరి కార్తీక్‌రెడ్డి, అంగోతు బావ్ సింగ్, మెప్మా పీడీ రమేష్ నాయక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జనార్దన్ రెడ్డి, డాక్టర్ శ్రీకాంత్, మంగ, వైద్యసిబ్బంది ఉపేంద్ర, విజయ్, మౌనిక, నవ్య, మాధవి, రోజా, వార్డు ప్రజలు మద్దూరి సుధాకర్, కేతిరెడ్డి రంగారెడ్డి, వెంకటరెడ్డి, గోపాలకృష్ణ, సుందర్, అశోక్, జలంధర్, జానీ, పాషా, మేడి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : పేదలకు మెరుగైన కంటి వైద్యం అందించడానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. గురువారం మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు స్రవంతి, కుసుమ, హెల్త్ సూపర్‌వైజర్లు రోజా, జానిబేగం, రాణి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుతో పేదల జీవితాల్లో వెలుగు

పెన్‌పహాడ్ : కంటి వెలుగు కార్యక్రమం నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. గురువారం మండల పరిధిలోని చెట్లముకుందాపురం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, సర్పంచ్ రాయిరాల శోభారాణి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, మిర్యాల వెంకటేశ్వర్లు, కొండమీది గోవిందరావు, కట్టెల వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, మిర్యాల సతీష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్ : కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొంపెల్లి రాంరెడ్డి, తహసీల్దార్ ఎండీ. జమీరుద్దీన్, ఎంపీడీఓ ఇందిర, మండల వైద్యాధికారి కీసర అశ్రితారెడ్డి, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

మారని పేదల బతుకులు : రమేష్‌రెడ్డి

ఆత్మకూర్ (ఎస్) : పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో పేదల బతుకులు మారలేదని, సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి కుటుంబాలు మాత్రమే బాగుపడ్డాయని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి విమర్శించారు. గురువారం మహా పాదయాత్రలో భాగంగా 18వ రోజు బొప్పారం నుంచి పాదయాత్రను ప్రారంభించారు. మిడతనపల్లి, మ క్తా కొత్తగూడెం వరకు పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మంత్రి జగదీశ్ రెడ్డి ఏనాడైనా ప్రజా సమస్యలు పట్టించుకున్నాడా అని ప్రశ్నించారు. గ్రామాల్లో పేద, బడుగు, బలహీన వర్గాలకు కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వలేదని, పెన్షన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అందలేదని అన్నారు. నియోజకవర్గంలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించడానికి తాను గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ పక్షాన పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న రమేష్‌రెడ్డి

ఈ కార్యక్రమంలో సీహెచ్ గోపాల్ రెడ్డి, రమణారెడ్డి, నామ ప్రవీణ్, పానుగంటి మల్లారెడ్డి, స్వామి నాయుడు, అరవింద్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, గంగయ్య, నరేష్ యాదవ్, సత్యం, లింగయ్య, గుర్వయ్య, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

తిరుమలగిరి : కస్తూరిబా పాఠశాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ పోతరాజు రజినీరాజశేఖర్, ఎంపీపీ నెమరుగొమ్ముల స్నేహలత అన్నారు. గురువారం తిరుమలగిరిలోని కస్తూరిబా పాఠశాలను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. పాఠశాలలో వాటర్ ట్యాంక్ నిర్మించాలని విద్యార్థులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమ్మినేని స్రవంతి, వైస్ ఎంపీపీ బొడ్డు సుజాత, కౌన్సిలర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

రవాణా సౌకర్యంతోనే అభివృద్ధి సాధ్యం



నూతనకల్ : కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కిశోర్



మద్దిరాల : సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

నూతనకల్ : ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యాలు మెరుగుపడినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని తాళ్లసింగారం–సోమ్లాతండా గ్రామాల మధ్య ఎంఆర్ఆర్ నిధుల ద్వారా రూ.77లక్షల వ్యయంతో నిర్మించే స్లాబ్ కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, సర్పంచ్ చూడి లింగారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, మున్నా మల్లయ్య యాదవ్, పన్నాల సైదిరెడ్డి, తాడూరి లింగయ్య, బద్దం ప్రశాంత్‌రెడ్డి, మట్టపల్లి గంగయ్య, బత్తుల సాయిలుగౌడ్, లావుడ్యా సజ్జనాయక్, ఎంపీడీఓ ఇందిర, తాడూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం జలాలతో సస్యశ్యామలం

మద్దిరాల : కాళేశ్వరం జలాలతో నియోజకవర్గం సస్యశ్యామలంగా మారిందని ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. గురువారం ముకుందాపురం గ్రామంలో రూ.15లక్షలతో సీసీరోడ్ల నిర్మాణానికి, రూ.25లక్షలతో సైడ్ డ్రెయినేజీకి, రూ.77లక్షలతో స్లాబ్ కల్వర్టు నిర్మాణానికి, మామిళ్లమడవ గ్రామంలో రూ.5లక్షలతో సీసీరోడ్డు పనులకు, రూ.10లక్షల విలువగల నూతన అంగన్‌వాడీ భవనానికి, అదే విధంగా తూర్పు తండాలో రూ.5లక్షలతో సీసీరోడ్డు పనులకు, రూ.20లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవనం పనులను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్, బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కల్లెట్లపల్లి శోభన్‌బాబు, ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న, జెడ్పీటీసీ కన్న సురాంబ వీరన్నగౌడ్, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌లఫోరం మండల అధ్యక్షుడు విష్ణువర్దన్‌రెడ్డి, తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సరోజ, సీడీపీఓ శ్రీజ, ఏఈ నవకాంత్, సర్పంచ్‌లు అక్కిరెడ్డి జ్యోతి ఉపేందర్‌రెడ్డి, భూక్య లక్ష్మీవీరన్న, ఎంపీటీసీ శిరంశెట్టి వెంకన్న, వడ్డాణం మధుసూదన్, యువజన నాయకులు మల్లు ఉపేందర్‌రెడ్డి, వల్లపు రమేష్ పాల్గొన్నారు.

సర్పంచ్ భర్తకు ఎమ్మెల్యే పరామర్శ

అర్వపల్లి : మండల పరిధిలోని లోయపల్లి గ్రామ సర్పంచ్ గాదరి శాంతమ్మ భర్త భద్రయ్య కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండటంతో గురువారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆయనను పరామర్శించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, నల్లగొండ సీఐ గాదరి జానకిరాములు, మాజీ సర్పంచ్ వల్లపు గంగయ్య, సురేష్, గాదరి వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు

సూర్యాపేట : అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం సుముఖంగా ఉందని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్ అన్నారు. గురువారం పట్టణంలోని 45వ వార్డులో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల దరఖాస్తులపై వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్, వార్డు అధికారి ఉపేంద్రచారి, ఏఎస్ఓ రాధా, ఆర్పీ విజయ, వీఆర్ఏ ఉశయ్య, వార్డు టీఆర్ఎస్ అధ్యక్షుడు కుక్కడం సాలయ్య పాల్గొన్నారు.

సేవా దృక్పథం అలవర్చుకోవాలి

అర్వపల్లి : ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలని జాజిరెడ్డిగూడెం కాంప్లెక్స్ హెచ్ఎం కె.తబిత కోరారు. జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన 1988–89 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు గురువారం బీరువా, ఇతర సామగ్రిని బహూకరించారు. అలాగే పాఠశాలలో జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా కూచిపూడి నృత్యప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ధర్మారపు వెంకటయ్య, దాసరి సోమయ్య, పెద్ది శ్రీనివాస్, పగిళ్ల సైదులు, మాచర్ల మల్లిఖార్జున్, శ్రీనివాస్, ఏలె వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ బి.వెంకన్న, దారం నాగరాజు, దడిపల్లి వెంకట్ పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

నాగారం : వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కన్నెబోయిన రాముయాదవ్ అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లు 11వేలు పూర్తయిన సందర్భంగా గురువారం ఈటూరులో కార్యకర్తల సమావేశం నిర్వహించి, స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పేరాల పూలమ్మసోమయ్య, బీజేపీ నాయకులు చారి, కన్నెబోయిన రాములు, సాయిలు, సురేష్, కర్నాటి అంజయ్య, గిరిప్రసాద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ గల విద్యతోనే ఉన్నతస్థానం

సూర్యాపేటటౌన్ : క్రమశిక్షణ గల విద్యతోనే విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కృష్ణయ్య, సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన లక్ష్మీ వెంకటసాయి ఒకేషనల్ కళాశాల నాలుగవ వార్షికోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బాలగౌడ్, డాక్టర్ రాంమూర్తి, కళాశాల చైర్మన్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ కల్యాణి పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం

చివ్వెంల : ఐలాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బోడపట్ల సునీత శ్రీనివాస్, హెచ్ఎం బొల్లెద్దు వెంకన్న, ఉపాధ్యాయులు యూస్రీరాణి, పద్మ, కరుణాకర్, పరిమళ రాణి, రజిని పాల్గొన్నారు.



స్వపరిపాలన వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు